వరంగల్‌చౌరస్తా: 36వ డివిజన్ చింతల్‌లో, పోచమ్మమైదాన్: కొత్తవాడలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, పోచమ్మమైదాన్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న విజయభాస్కర్‌రెడ్డి, కుమారస్వామి

కారు జోరు..

- వరంగల్ తూర్పులో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం
- గడపగడపకూ వెళ్లి సంక్షేమ పథకాలపై అవగాహన
- కేసీఆర్ మ్యానిఫెస్టోను వివరిస్తున్న పార్టీ శ్రేణులు
- గులాబీ పార్టీకి పెరుగుతున్న మద్దతు

వరంగల్‌చౌరస్తా: వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. పార్టీ అభ్యర్థి నన్నపునేని నరేందర్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి తెలంగాణ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోపై అవగాహన కల్పిస్తున్నారు. దీంతో ప్రజల నుంచి రోజురోజుకూ గులాబీ పార్టీకి మద్దతు పెరుగుతున్నది. ఇందులో భాగంగా కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్‌ను గెలిపించాలని కోరుతూ శనివారం 36వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వేల్పుగొండ యాకయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు నరిశెట్టి లావణ్య, గడల రమేశ్, బదావత్ ఆనంద్, పత్తిపాక సునీత, దాసరి భిక్షపతి, గోపగాని శంకర్, కల్లెపు రమేశ్, ఎండీ సోయల్, కొండపర్తి నర్సింహచారి, ఎర్రల నర్సయ్య, మోటె శ్రీనివాస్ పాల్గొన్నారు.

నరేందర్‌ను గెలిపించాలని ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ

కొత్తవాడలో ఇంటింటా ప్రచారం

పోచమ్మమైదాన్: నన్నపునేనిని గెలిపించాలని కోరుతూ కొత్తవాడలో బీఆర్ఎస్ నాయకులు వినూత్నంగా ప్రచారం చేశారు. 23వ డివిజన్ 18వ బూత్ కమిటీ ఆధ్వర్యంలో కారు బొమ్మను చూపిస్తూ ఓట్లు అభ్యర్థించారు. మాజీ కార్పొరేటర్ యెలుగం శ్రీనివాస్, యెలుగం సత్యనారాయణ పాల్గొని సీఎం కేసీఆర్ నిరుపేదల కోసం అమలు చేస్తున్న ఆసరా పింఛన్లు, రైతుబంధు, చేనేతబీమా, డబుల్ బెడ్‌రూం, గృహలక్ష్మీ పథకాలతోపాటు రానున్న కాలంలో తక్కువ ధరకు గ్యాస్ సిలిండర్, పింఛన్లు పెంపు, గృహిణులకు ఆర్థిక సాయం, ఆరోగ్యశ్రీ పెంపు, బీమా పెంపు, సన్న బియ్యం తదితర సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో కొలిపాక మదనయ్య, బండి సంజీవ్, అడుప రాజేశ్, రాళ్లబండి రాకేశ్, కొత్తపల్లి వినయ్, గొండ అనిల్, బండి రాజు, బైయ్య సాంబ, సుమలత, లలిత పాల్గొన్నారు. అలాగే, నరేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ 22వ డివిజన్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేశారు. డివిజన్ ఇన్‌చార్జి మావురపు గీతా విజయభాస్కర్ రెడ్డి, కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు కంచర్ల శివ పాల్గొన్నారు. అలాగే, 21వ డివిజన్ తిలక్‌రోడ్డులో మహిళా సంఘం ఆధ్వర్యంలో ముప్కె ప్రమీల, దుబాసి సమ్మక్క మహిళలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు.

గిర్మాజీపేట: ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మరోసారి అవకాశమివ్వాలి

గిర్మాజీపేట/ఖిలావరంగల్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు మరో అవకాశం ఇవ్వాలని 33వ డివిజన్ బీఆర్ఎస్ శ్రేణులు పిలుపునిచ్చారు. ఈ మేరకు డివిజన్‌లోని బూత్ నంబర్ 109లో ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ఉన్న అంశాలను ప్రజలకు వివరిస్తూ సంక్షేమ ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతు తెలిపి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగుల ప్రసాద్, బాసాని సతీశ్. కోడూరు రాజేశ్, సునీల్, శ్రీలత, కావ్య పాల్గొన్నారు. 37వ డివిజన్ పడమర కోటలో నన్నపునేనిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ ఆధ్వర్యంలో పార్టీ నేతలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బూత్ బాధ్యులు అభిషేక్, ఎల్లయ్య, నవీన్, సతీశ్, శ్యామ్, రాంబాబు, కవిత, సదానందం, హరినాథ్, పవన్, సరోజన, రవి, బాబు, యాదగిరి పాల్గొన్నారు.

15న రవీంద్రభారతిలో ఓరుగల్లు పేరిణి నాట్య ప్రదర్శన

పోచమ్మమైదాన్, నవంబర్ 11: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, నటరాజ కళాకృష్ణ నృత్య జ్యోతి అకాడమీ ఆధ్వర్యంలో పేరిణి నాట్య గురు శిష్య పరంపర-2023ను ఓరుగల్లుకు చెందిన గజ్జెల నవ్యజ-రంజిత్‌కుమార్ శిష్య బృందం ఈ నెల 15న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో పేరిణి నాట్య ప్రదర్శన ఇవ్వనున్నారు. బుధవారం ఉదయం 11 గంటల నుంచి పేరిణి నాట్య ప్రదర్శన, అనంతరం సభా కార్యక్రమం, అతిథులకు సన్మానం ఉంటుందని అకాడమీ అధ్యక్షురాలు మోత్కూరి చంద్రకళా రామకృష్ణ, నాట్యాచార్యులు గజ్జెల రంజిత్‌కుమార్, పేరిణి అధ్యాపకురాలు చాతరాజు నవ్యజ తెలిపారు.

అంధ విద్యార్థులకు దీపావళి సామగ్రి పంపిణీ

పోచమ్మమైదాన్, నవంబర్ 11: ఆటోనగర్‌లోని లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాలకు అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ అనితారెడ్డి దీపావళి పండుగ సామగ్రిని శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీపావళి పండుగను అంధ విద్యార్థులు మూడు రోజులపాటు ఆనందంగా జరుపుకునేందుకు అవసరమైన సామగ్రి అందించామన్నారు. కార్యక్రమంలో శ్రీలత, మణికంఠ పాల్గొన్నారు.

దీపావళి సామగ్రి పంపిణీ చేస్తున్న అనితారెడ్డి

రిమోట్‌తో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బండా ప్రకాశ్, దహనమవుతున్న నరకాసుర ప్రతిమ

రంగలీలా మైదానంలో ఘనంగా నరకాసురవధ

కరీమాబాద్, నవంబర్ 11: ఉర్సు రంగలీలా మైదానంలో నరకాసురవధ కమిటీ కన్వీనర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో శనివారం నరకాసురవధను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ముఖ్య అతిథిగా హాజరై రిమోట్‌తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పండుగల విశిష్టతలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నరకాసురుడు అనే రాక్షసుడిని సత్యభామ వధించి సాధించిన విజయమే దీపావళిగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భద్రకాళి శేషు, కార్పొరేటర్లు పల్లం పద్మ, వేల్పుగొండ సువర్ణ, అనిత, ఎన్ఎన్ ట్రస్టు చైర్మన్ నన్నపునేని వాణి, నరకాసురవధ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కాగా, ఉర్సు రంగలీలా మైదానం భారీ జన సందోహంతో నిండిపోయింది. పటాకుల మోతతో ఈ ప్రాంతం మార్మోగింది. ఆకాశంలో తారాజువ్వల వెలుగులు అబ్బురపరిచాయి.

రంగలీలా మైదానంలో కార్యక్రమాన్ని తిలకిస్తున్న ప్రజలు

రేపు కాళోజీ సోదరుల యాదిసభ

పోచమ్మమైదాన్, నవంబర్ 11: కాళోజీ సోదరుల యాది సభను సోమవారం సాయంత్రం 5.30 గంటలకు హనుమకొండలోని ఇండియన్ రెడ్‌క్రాస్ హాల్‌లో నిర్వహించనున్నట్లు కాళోజీ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగిళ్ల రామశాస్త్రి, వీఆర్ విద్యార్థి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు స్మారక పురస్కారాన్ని ప్రముఖ కవయిత్రి అనిశెట్టి రజితకు, కాళోజీ రామేశ్వర్‌రావు స్మారక పురస్కారాన్ని ప్రముఖ ఉర్దూ కవి మసూద్ మిర్జా మహర్షికు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్, ప్రముఖ కవి పొట్లపల్లి శ్రీనివాసరావు, పందిళ్ల అశోక్‌కుమార్, ఎండీ సిరాజొద్దీన్, నెల్లుట్ల రమాదేవి, కె.రామలక్ష్మి, ఎన్‌వీఎన్‌చారి, డాక్టర్ ఆగపాటి రాజ్‌కుమార్ పాల్గొంటారని వెల్లడించారు.

'ప్రతి ఒక్కరూ ధర్మమార్గాన్ని అనుసరించాలి'

పోచమ్మమైదాన్, నవంబర్ 11: ప్రతి ఒక్కరూ ధర్మమార్గాన్ని అనుసరించాలని, వారికి సద్గురు కృప, అనుగ్రహం ఉంటుందని మైసూరు అవధూత, దత్తపీఠం ఉత్తరాధికారి దత్త విజయానంద స్వామి అన్నారు. దీపావళి వేడుకల్లో భాగంగా వరంగల్ ములుగురోడ్డులోని గణపతి సచ్చిదానంద వరద దత్తక్షేత్రంలో మొదటి రోజు శనివారం వేయి మంది దంపతులతో సామూహిక అనఘాష్టమి వత్రాన్ని ఆయన సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ వరంగల్ నగరంలో ఆయుత అనఘాష్టమి వత్రం ప్రపంచంలో అతి పెద్ద వ్రతంగా నిలిచిందన్నారు. అనంతరం నాలుగు వేల మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వైవీ వామన్‌రావు, కె.శివరామ కృష్ణప్రసాద్, అడ్డగుడి వెంకటేశ్వర్లు, డాక్టర్ కంటెం లక్ష్మీనారాయణ, డాక్టర్ శార్వాణి, తోట శివకుమార్, కొక్కుల రాజేంద్రప్రసాద్, వడిచెర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అనఘాష్టమి వ్రతం నిర్వహిస్తున్న అర్చకులు